క్లుప్తంగా

90 శాతం పింఛన్ల పంపిణీ



అంజోడలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఇందిర

డుంబ్రిగుడ: మండలంలోని మొదటి రోజు శనివారం కొర్రాయి పంచాయతీ చిన్న అంజోడ గ్రామంలో తెల్లవారుజామున తలుపు తట్టి వృద్ధులకు, వితంతులకు వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు. మొదటి రోజు 90 శాతం పంపిణీ చేశామని అధికారులు తెలిపారు.

బదిలీ హెచ్‌ఎంకు ఘన సన్మానం



బదిలీ హెచ్‌ఎం రజితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జి.మాడుగుల: పాలమామిడి ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన బదిలీపై వెళ్తున్న హెచ్‌ఎం రజితను ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూలమాల వేసి శాలువా కప్పి శనివారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ పాఠశాలలో ఎనిమిదేళ్లుగా హెచ్‌ఎంగా పనిచేసి ఇటీవల బదిలీల్లో భాగంగా డుంబ్రిగుడ మండలం గేదెలబంద పాఠశాలకు వెళ్లారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి మంచిపేరు తెచ్చుకున్నారని పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. హెచ్‌ఎం టి. రామస్వామి, ఉపాధ్యాయులు రాజకుమారి, భవనేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన నారుమడికి సూచనలు

కొయ్యూరు: ఎకరానికి ఐదు సెంట్ల స్థలంలో ఆరోగ్యకరమైన నారుమడి తయారు చేసుకోవచ్చని ఏవో ఉమాదేవి సూచించారు. ఆమె శనివారం రావణాపల్లిలో ఏహెచ్‌ఏలు, వ్యవసాయ సహాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకుమడి కోసం ఆ ప్రాంతాన్ని రెండు మూడు సార్లు దున్నాలన్నారు. దీని తర్వాత సేంద్రియ ఎరువు వేయాలన్నారు. రెండు కిలోల యూరియా, ఆరు కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, కిలోన్నర ఎంవోపీ వేసి నీరు పెట్టి కలియ దున్నాలన్నారు. నారు మొలచిన 15 రోజులకు యూరియాను పై పూతగా వేయాలని సూచించారు. ఇలా చేస్తే ఆరోగ్యవంతమైన నారుమడి తయారవుతుందన్నారు.

నిత్యావసర సరకులు అందజేత



నిత్యావసర సరకులు అందజేస్తున్న గ్రామస్తులు

డుంబ్రిగుడ: తూటంగి పంచాయతీకి చెందిన పూజారి పార్వతమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబీకులకు సర్పంచ్ కమల సొంత ఖర్చులతో 50 కిలోల బియ్యంతోపాటు ఇతర నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సత్యారావు, లక్ష్మయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ పరామర్శ



ఆస్పత్రిలో పరామర్శిస్తున్న వైస్ ఎంపీపీ రామన్న

అరకులోయ రూరల్: బస్కి పంచాయతీకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మాజీ వైస్ సర్పంచ్ నాగేష్ శనివారం అతడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఎటువంటి ఇబ్బందులున్న పార్టీ పరంగా కృషి చేస్తామన్నారు.



వై.రామవరం: చవిటిదిబ్బలు సచివాలయంలో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సుభమ్ బన్సాల్



అరకులోయ రూరల్: ధ్రువపత్రం అందజేస్తున్న డిప్యూటీ కలెక్టర్ శర్మ



కొయ్యూరు: డౌనూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



రాజవొమ్మంగి: సర్టిఫికెట్ చేతికి రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న బడదనాంపల్లికి చెందిన దాసరి రాంబాబు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జగనన్న సురక్ష పథకంతో ధ్రువపత్రాల పంపిణీ
- కలెక్టర్ సుమిత్ కుమార్

చింతపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను గ్రామ సచివాలయ పరిధిలోని పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. చింతపల్లి మండలంలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతం బలపం సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని శనివారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అన్ని సచివాలయ పరిధిలోను జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతంగా నిర్వహించే లక్ష్యంగా అధికారులంతా శ్రమిస్తున్నారని తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సాంకేతి కారణాలతో ప్రభుత్వ పథకాలు పొందలేని వారందరికీ జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను అందజేస్తున్నామని, తద్వారా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య పడాలి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పేదల గడప వద్దకే సేవలు : జెడ్పీ చైర్‌పర్సన్

ముంచంగిపుట్టు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చి జగనన్న సురక్ష పథకంతో పేదల గడప వద్దకే 11 రకాల సేవలందిస్తున్నట్టు విశాఖ ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. మండలంలో కించాయిపుట్టు గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి, 152 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు నూరు శాతం అందించాలనే లక్ష్యంతో జగనన్న పాలన చేస్తున్నారన్నారు. గతంలో ధ్రువపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, మన ప్రభుత్వంలో అధికారులే ఇంటికి వచ్చి అన్ని పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి, పీఆర్‌డీఏ పీడీ వి.మురళి, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, సర్పంచ్‌లు సుభాష్, రత్న, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్లకు దరఖాస్తులు ఇవ్వండి : సబ్ కలెక్టర్

వై.రామవరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందుతాయని రంపచోడవరం సబ్ కలెక్టర్ సుబమ్ బన్సాల్ అన్నారు. మండలంలో చవిటిదిబ్బలు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమానికి శనివారం సాయంత్రం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఎవరికి ఏ సమస్యా ఉన్న గ్రామ వలంటీర్లకు దరఖాస్తులు ఇవ్వండి, వాటిని సచివాలయంలో ఆన్‌లైన్ చేయించి, ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని ప్రజలకు సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశమయ్యారు. 184 మంది లబ్ధిదారులకు కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీపీ కడబాల ఆనదరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు : ఎమ్మెల్యే పాల్గుణ

హుకుంపేట: జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు మేలు చేకూరుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని బాకురు, రాప గ్రామ సచివాలయ కేంద్రాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన జేసీ శివశ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ రెండు కేంద్రాల్లో 1,410 ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, పాల్గొన్నారు.



వై.రామవరం మండలం చవిటిదిబ్బలు వద్ద ధ్రువీకరణ పత్రాలు చూపిస్తున్న ప్రజలు

ప్రభుత్వం పెదపీట: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

అరకులోయ రూరల్: మండలంలో పానిరంగిని గ్రామంలో 263 దరఖాస్తులకుగాను 56, చిన్నలబుడులో 356 దరఖాస్తులకుగాను 96 వినతులను పరిష్కరించామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డీవీవీ శర్మ తెలిపారు. మండలంలో రెండు విభాగలుగా పెదలబుడు పంచాయతీ సచివాలయం-3 పానిరంగినిలో తహసీల్దార్ వేణుగోపాల్, చిన్నలబుడు పంచాయతీలో ఎంపీడీవో నాగేష్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ ఉపేంద్ర, వైస్ ఎంపీపీ రామన్న, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్ పాల్గొన్నారు.

అనంతగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు అధికార బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సూర్యలక్ష్మి, ఎంపీపీ శెట్టి నీలవేణి పలు సూచనలు చేశారు. అర్హతగల ప్రతి కుటుంబానికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలన్నారు. ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ రాంబాయి, సీడీపీవో సంతోషి కుమారి పాల్గొన్నారు.

మొదటి రోజు 678 మందికి సర్టిఫికెట్లు

కొయ్యూరు: జగనన్న సురక్ష ద్వారా మొదటి రోజు 678 మందికి సర్టిఫికెట్లు అందజేశామని ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు తెలిపారు. శనివారం ఎంపీడీవో లాలం సీతయ్య ఆధ్వర్యంలో డౌనూరులో 1772 సర్వీసులు నమోదయ్యాయి. 220 మందికి సర్టిఫికెట్లను వారు అందజేశారు. తహశీల్దారు తిరుమలరావు ఆధ్వర్యంలో రావణాపల్లిలో 458 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, సర్పంచ్‌లు పాట్టిక భవాని, రావుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు

అడ్డతీగల: స్థానిక గ్రామ సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో 263 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. వీటిలో వీటిలో కుల 14, ఆదాయ 82 ధ్రువీకరణ పత్రాలు అందించామన్నారు. మిగిలినవి ఆన్‌లైన్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. మండల ప్రత్యేకాధికారి, రంపచోడవరం డీఎల్పీవో జి.రాఘవన్, తహసీల్దార్ తాతారావు, ఈవోపీఆర్డీ చిన్నబాబు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని శరభవరం, బడదనాంపల్లి గ్రామ సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి ప్రారంభించారు. ఒక్కరోజులోనే 509 సర్టిఫికెట్లను అందజేశారు. బడదనాంపల్లిలో మొత్తం 574 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ వై.వీ. సుబ్రహ్మణ్యాచారి తెలిపారు. శరభవరంలో 358 దరఖాస్తులు రాగా 163 మందికి కుల, ఆదాయం సర్టిఫికెట్లు అందజేశామని ఎంపీడీవో యాదగిరీశ్వర్రావు తెలిపారు. వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: స్థానిక గ్రామ సచివాలయాలు-1,2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ శివరత్నం ప్రారంభించారు. మండలం నుంచి 3,500 మంది దరఖాస్తు చేసుకుంటే, 586 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, ఎంపీటీసీలు రాజేశ్వరి, బుజ్జిబాబు, సర్పంచ్ కొర్రా సుభద్ర, మండల ప్రత్యేక అధికారి బాబునాయక్, ఎంపీడీవో ఉమామహేష్, తహశీల్దారు ప్రసాద్ పాల్గొన్నారు.

వీఆర్‌పురం: రేఖపల్లి సచివాలయంలో శనివారం జగన్న సురక్ష క్యాంపులో సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎంపీడీవో తర్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్ పూనెం సరోజనీ పాల్గొన్నారు.



అడ్డతీగల: ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి రాఘవన్



వీఆర్‌పురం: రేఖపల్లి సచివాలయంలో ధ్రువపత్రాలు అందచేస్తున్న దృశ్యం

మూడు రోజుల్లోనే రేషన్ కార్డు అందుకున్నా



నాకు రేషన్ కార్డు లేదు. మూడు రోజుల క్రితం మా వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నాకు అందజేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాను.

– కొర్ర గున్నమ్మ, గసరపల్లి, మెరకచింత పంచాయతీ, హుకుంపేట మండలం

సంక్షేమ పథకాలతో పేదలకు మేలు

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజనులకు ఎంతో మేలు చేకూరిందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా భీమవరం పంచాయతీ గంగరాజు పుట్టు, బయలువీధి, గుమ్మడిగండువా గ్రామాల్లో ఆయన ఇంటింటికీ తిరిగారు. మొత్తం ఆయా గ్రామాల్లో 189 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు తమకు వస్తున్నాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. సీసీరోడ్డు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయ గ్రామాలకు చెందిన పింఛన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ, మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, సర్పంచ్ నైని సన్నిబాబు, ఎంపీటీసీ నైని జరని, సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ, నాయకులు మురళి, సుబ్బారావు, బూషణ్, చిన్నబ్బి, అనిల్ పాల్గొన్నారు.



గంగరాజుపుట్టులో గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అందుబాటులోకి 6 సెల్ టవర్ల సేవలు



లోదొడ్డిలో ఎయిర్‌టెల్ సెల్ టవర్

రాజవొమ్మంగి: మండలంలో ఆరు ఎయిర్‌టెల్ సెల్ టవర్ల సేవలు శనివారం అందుబాటులోకి వచ్చాయి. వీటి నిర్మాణం ఇదివరకే పూర్తికాగా, ఈ రోజు సిగ్నల్స్ ఇచ్చి మిగతా నెట్‌వర్క్స్‌తో అనుసంధానం చేశారు. శరభవరం, అనంతగిరి, లోదొడ్డి, బడదనాంపల్లి, ఉర్లాకులపాడు, గొబ్బిలమడుగు గ్రామాల్లో సెల్ టవర్ల నుంచి సిగ్నల్స్ రావడంతో చుట్టు పక్కల 15 గ్రామాలకు అందుబాటులోకి వచ్చాయి. మారుమూల గ్రామాలకు సైతం సెల్ సేవలు అందుబాటులోకి రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

వై.రామవరం: ఆయిల్‌పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని పతాంజలి ఫుడ్స్ డీజీఎం ఏఎస్ ప్రకాష్ తెలిపారు. హార్టికల్చర్ అధికారి కె. ముత్తయ్య అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల రైతులకు డీజీఎం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో ప్రకాశరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఆయిల్‌ఫామ్ పంటకు ఇచ్చే రాయితీలను వివరించారు. ఆదర్శ రైతులు పల్లాల వెంకటరమణారెడ్డి, కలిమెల బాబూరావు మాట్లాడుతూ రైతులంతా ముందుకొచ్చి ఆయిల్ పామ్ పంటతో తమలాగే అధిక లాభాలు పొందాలని కోరారు. పతాంజలి ఫుడ్స్ క్లస్టర్ ఇన్‌చార్జి నరేష్, ఫీల్డు ఆఫీసర్ సతీష్, శివకష్ణ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాఠశాలలో ఎంపీడీవో తనిఖీ

జి.మాడుగుల: పెదలువ్వాసింగి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీవో చంద్రశేఖరరావు శనివారం సందర్శించారు. అక్కడ విద్యార్థుల హాజరు పట్టిక తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుక కిట్లపై వాకబు చేశారు. రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో 35మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. తొలుత గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, గృహసారథులతో రెండో రోజు సమావేశమయ్యారు. సర్వీసు రిక్వస్టులన్నీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సర్పంచ్ కె సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ సన్యాసిదొర, ఈవోపీఆర్డీ రవిశాస్త్రి, ఎంఎల్‌వో వెంకటేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్య కొండంనాయుడు, జగనన్న సురక్ష మండల కన్వీనర్ ఎల్ కళ్యాణం, మాజీ సర్పంచ్ పండుదొర, సచివాలయ కన్వీనర్లు బాలయ్యపడాల్, రమణబాబు పాల్గొన్నారు.



లువ్వాసింగి పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

విద్యా హక్కు చట్టానికి తూట్లు

మావోయిస్టు నేత ఆజాద్

చింతూరు: తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ నాయకుడు ఆజాద్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోందని, వ్యాపార ధోరణితోనే యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహించారు. దీంతో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా మారుతోందని, ప్రైవేటు విద్యా సంస్థలో చదివించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు జంకుతున్నారని వాపోయారు. విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యా శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో దందానే దీనికి నిదర్శనమని విమర్శించారు.

ఘనంగా డాక్టర్స్ డే



కేకు కట్ చేస్తున్న వైద్యులు కిరణ్మని, బుజ్జిబాబు

అరకులోయ: సుంకరమెట్ట పీహెచ్‌సీలో డాక్టర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు కిరణ్మని, బుజ్జిబాబులకు ఇక్కడ వైద్య సిబ్బంది డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు కేకు కట్ చేసి రోగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ భారతి, స్టాఫ్‌నర్స్ జానకి, నీలిమ, సుశీల పాల్గొన్నారు.

జేఎస్‌జీ కన్వీనర్‌కు ఘన సన్మానం

దేవీపట్నం: మండల జగనన్న సచివాలయ గృహసారథుల కన్వీనర్‌గా ఇటీవల నియమితులైన కందుల బాబ్జిని ఇందుకూరుపేట వెలుగు కార్యాలయంలో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తానని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కట్టా సత్యనారాయణ, గారపాటి మురళీ, శిరశం పెద్దబ్బాయిదొర, గొర్రిల వెంకటేశ్వరరావు, కోసు లక్ష్మణ్, దేవర కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



బాబ్జిని సన్మానిస్తున్న ఎంపీపీ మురళీ, జెడ్పీటీసీ సత్యవేణి

చిరుధాన్యాలపై రైతులకు అవగాహన

మారేడుమిల్లి: ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ఎంపీపీ సార్ల లలితాకుమారి అధ్యక్షతన మండలంలో రైతులకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ గొర్లె బాలాజీబాబు, సహాయ వ్యవసాయశాఖ ఏడీఏ కాశీవిశ్వనాథ చౌదరి విచ్చేసి మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు పథకాలు గురించి తెలియజేసి వారి అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ఎంపీడీవో జి. శ్రీనివాసరావు, ఏఓ కె. వెంటేశ్వర్లు, సర్పంచ్ జాకోబ్ మాట్లాడారు. రైతులకు ఉచితంగా రాగి విత్తనాలు 704 కేజీలు, అండ్రు కొర్రలు 180 కేజీలు పంపిణీ చేశారు.



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

‘ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం’



అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న సర్పంచ్ వెంకటరావు, అధికారులు

డుంబ్రిగుడ: పోతంగి పంచాయతీ డుంబ్రిగుడలో ప్రభుత్వ భూములు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు చేయనున్నామని సర్పంచ్ వెంకటరావు తెలిపారు. శనివారం చాపరాయిలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు రావడంతో ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ప్రభుత్వ భూముల్లో పలువురు నిర్మాణాలు చేస్తున్నారని, వాటిని వెంటనే తొలగించాలన్నారు. సంతషెడ్డులో స్థలం కబ్జాకు గురవుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వైస్ సర్పంచ్ జగ్గునాయుడు పాల్గొన్నారు.

53 మందికి వైద్య సేవలు



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శశికాంత్

జి.మాడుగుల: వాతావరణ మార్పుల వల్ల సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా అశ్రద్ధ చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించి నయం చేసుకోవాలని డాక్టర్ శశికాంత్ తెలిపారు. ఫ్యామిలీ డాక్టరు విధానంలో భాగంలో శనివారం కోరాపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. 53 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.